క్లుప్తంగా

నేడు సర్వసభ్య సమావేశం

మోత్కూరు : మోత్కూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం మండల సర్వసభ్య నిర్వహించనున్నట్లు మంగళవారం ఎంపీడీఓ చంద్రమౌళి ఒక ప్ర కటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరా రు.

ప్రజారోగ్యానికి పెద్దపీట



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన ఊదరి పుష్పమ్మ కు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.1.50లక్షల ఎల్‌ఓసీని మంగళవారం బాధితురాలి భర్త గాలయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం అందించిన సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, ఉబ్బు వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య, అంతటి బాలరాజు, రావుల స్వామి, ప్రకాష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

చౌటుప్పల్ మండల కేంద్రంలో అసిస్టెంట్ లేబర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, ఈఎస్‌ఐ ఆస్పత్రికి పక్కా భవనాన్ని నిర్మించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు కార్మికులు లేబర్ కార్యాలయంతో ఎలాంటి పని ఉన్నా రామన్నపేటకు వెళ్లాల్సి వస్తుందని దీంతో కార్మికులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ నాయకులు

వలిగొండ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వికసిత భారత్ సంకల్ప యాత్ర ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ రాచకొండ కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని లోతుకుంటలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచకొండ బచ్చయ్య, దంతూరి సత్తయ్య, పాక పుల్లయ్య, షీలా పాపయ్య, విజయ, అరుణ పాల్గొన్నారు.


రికార్డ్ అసిస్టెంట్‌పై తహసీల్దార్‌కు ఫిర్యాదు

మోత్కూరు : మోత్కూరు తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రికార్డు అసిస్టెంట్ కాసోజు రవీంద్రాచారి విధులకు సమయానికి హాజరు కాకపోవడంతో కార్యాలయానికి వచ్చే రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సురేష్, ఎస్.అనిల్, పాండు మంగళవారం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. విధులు సరిగా నిర్వర్తించని అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాలలో మంగళవారం నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ ఆధ్వర్యంలో మై భారత్ – వికసిత భారత్–2047 అనే అంశంపై కళాశాల విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్ , కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి, కరణ్, అంబేడ్కర్, ఆంజనేయులు, మురళీ, భవానీ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న దాత

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి చెందిన వేద పాఠశాల విద్యార్థులకు ఓమేగా ఆస్పత్రి యాజమాని శ్రీకాంత్‌రావు, హైదరాబాద్‌కు చెందిన అరుంధతి అగర్వాల్‌లు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. వేద పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు తమ వంతుగా చిరు సాయం చేసినట్లు తెలిపారు.

ఎట్టకేలకు రోడ్డు పనులకు మోక్షం

- మోత్కూరు – కప్రాయపల్లి రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు



ప్రారంభమైన మోత్కూరు - కప్రాయపల్లి రోడ్డు పనులు

మోత్కూరు : ఎంతోకాలంగా కనీస మరమ్మతులు కూడా నోచుకోని మోత్కూరు – ఆత్మకూర్ (ఎం) మండలంలోని కప్రాయపల్లి వరకు గల రోడ్డు పునర్నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. మోత్కూరు – కప్రాయపల్లి వరకు గల 3.6కిలో మీటర్ల రోడ్డు పునర్నిర్మాణానికి 2021–22లోనే రూ.5.80 కోట్ల నిధులను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు చేపట్టేందుకు సీ.5 ఇన్‌ఫ్రా కంపెనీ టెండర్ దక్కించుకుంది. కానీ పనులు ప్రారంభించ లేదు. ఇటీవల రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నతాధికారులతో చేపట్టిన సమీక్ష సమావేశంలో రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో మోత్కూరు – కప్రాయపల్లి రోడ్డు పనులను ఇటీవల ప్రారంభించారు. ప్రస్తుతానికి జనరల్ కటింగ్ పనులు జరుగుతుండడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అదనపు పనులకు ప్రతిపాదనలు

మోత్కూరు – కప్రాయపల్లి వరకు చేపట్టాల్సిన అదనపు పనుల కోసం అధికారులు ఇటీవల సర్వే నిర్వహించి రివైజ్డ్ ఎస్టిమేషన్ సైతం పంపించారు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.5.80 కోట్ల నుంచి రూ.7.90 కోట్ల వరకు ప్రతిపాదనలు పంపారు. ఇందులో 30 ఫీట్ల తారు రోడ్డు, ఇరువైపులా 3 ఫీట్లు మట్టితో షోల్డర్లు, పట్టణంలోని పనకబండ చౌరస్తా నుంచి హోండా షోరూం వరకు సీసీ రోడ్డు నిర్మాణం, వరద తాకిడి ఎక్కువగా ఉన్న ప్రాంతమైన బీఎస్‌ఎన్‌ఎల్, ఎక్సైజ్, రాజన్నగూడెం స్టేజీ సమీపంలో కల్వర్టులు నిర్మాణం కోసం అధికారులు రివైజ్డ్ ఎస్టిమేషన్ ప్రభుత్వానికి పంపారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి



మోత్కూరు – కప్రాయపల్లి రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కంకర తేలి ప్రమాదకరంగా మారిన ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే భయమేస్తోంది. రోడ్డు పునర్నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాం.

– భువనగిరి బ్రహ్మచారి, మోత్కూరు

ఇబ్బందులు పడుతున్నాం



మున్సిపల్ కేంద్రంలోని పనకబండ చౌరస్తా నుంచి రాజన్నగూడెం వరకు ప్రధాన రహదారి ధ్వంసమై గుంతలమయంగా మారింది. సుమారు 3 కి.మీ.లకు పైగా ధ్వంసమైన ప్రధాన రహదారిపై ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాం.

– కూరపాటి రాములు, మోత్కూరు

త్వరితగతిన పూర్తి చేయిస్తాం

మున్సిపల్ కేంద్రంలో సీసీ రోడ్డు, పలు కల్వర్టులతో పాటు రోడ్డు వెడల్పు పెంచుతూ రివైజ్డ్ ఎస్టిమేషన్ ప్రభుత్వానికి పంపాం. రూ.7.90 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఇచ్చాం. ప్రస్తుతానికి జనరల్ కటింగ్ పనులు జరుగుతున్నాయి. రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తాం.

– షహనాజ్, ఆర్‌అండ్‌బీ డీఈఈ, రామన్నపేట

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



చెక్కులు అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్: మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఆరుగ్యారంటీ స్కీంలను తప్పక అమలు చేస్తామన్నారు. అనంతరం 31 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ రెడ్డి, సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరాస్వామి, మోహన్ రెడ్డి, ఎల్లారెడ్డి, సుబ్రహ్మణ్యం, మధార్ గౌడ్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్



వలిగొండ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా మారగోని శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మారగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

గుండాల : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గత రెండు రోజులుగా చేపట్టిన శ్రీ షిర్డీ సాయిబాబా సప్తదశ వార్షికోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో క్షీరాభిషేకం, మంటప పూజ, హోమం చేపట్టి సామూహిక సత్య సాయివ్రతాలను నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, పండిత సత్కారం చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఈరసరపు యాదగిరి గౌడ్, ఎంపీటీసీ నరేష్, పీఏసీఎస్ డైరెక్టర్ అంజయ్య, చిందం ప్రకాష్, కృష్ణయ్య, ఎస్.శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.

దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్ చేయాలి



భూదాన్‌పోచంపల్లి : దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న తహసీల్దార్ వీరాబాయి



తుర్కపల్లి : దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న శ్యామ్‌సుందర్

భూదాన్‌పోచంపల్లి : అభయహస్తం దరఖాస్తులను ఆన్‌లైన్ చేసేటప్పుడు తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని తహసీల్దార్ వీరాబాయి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 11,358 దరఖాస్తులు వచ్చాయన్నారు. 45 లాగిన్‌ల ద్వారా దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నామన్నారు. నిర్ణీత గడువులోగా పూర్తి డేటా నమోదు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈమె వెంట డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఆర్‌ఐ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: ప్రజా పాలన దరఖాస్తుల డేటా నమోదును పకడ్బందీగా చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్ జినకల శ్యాంసుందర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 12,000 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నూనె ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ. జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



చౌటుప్పల్ : అయోధ్య శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేస్తున్న భక్తులు



రామన్నపేట : అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

చౌటుప్పల్ : మండలంలోని పలు గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో మంగళవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా దేవాలయాల్లో అక్షింతల కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, ఎల్లగిరి సర్పంచ్ రిక్కల ఇందిరాసత్తిరెడ్డి, బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు కొంతం అనంతరెడ్డి, నాయకులు తడక సురేఖ, కాసుల వెంకటేశం, మారగోని అశోక్, దేవేందర్, రిక్కల భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, మారగోని గణేష్, చింతకింది శ్రీనివాస్, అనెమోని శివాజీ, మలిగె రవి, ఎం.సత్యనారాయణ, శశిధర్‌రెడ్డి, బాతరాజు గణేష్, సుర్కంటి జంగారెడ్డి, పీ.గణేష్, లింగస్వామి, శివకుమార్, మహేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు వెల్లంకి, ఇంద్రపాలనగరం గ్రామాల్లో మంగళవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. అక్షింతల కళశాలను భజనలతో ఊరేగించారు. కార్యక్రమంలో నిత్యానందం పంతులు, వనం వెంకటేశం పంతులు, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, మదూరి ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, గట్టు బాల్‌రెడ్డి, సిందం లింగయ్య, రాపోలు రాజశేఖర్, తాటిపాముల లింగస్వామి, స్వామి, కూరెళ్ల భిక్షమాచారి, మొగిలి లింగయ్య, నాగరాజు,అశోక్, ఎడ్ల సత్తిరెడ్డి, పోచబోయిన జంగయ్య, చెరిపల్లి శ్రీకాంత్, శ్రవన్, చిక్క బాబురావు, చెన్నోజు అమరేంద్రాచారి, ఎన్నం భాస్కర్, రాపోలు రాజశేఖర్, చంద్రగిరి వెంకటేష్, చెరుకు ఉపేందర్, చిన్నపాక స్వామి, అమర్, నితిన్, యశ్వంత్, సిద్ధు, నిఖిల్, వేణుమాదవ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో మంగళవారం అయోధ్య శ్రీ రాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకు ముందు శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో అక్షింతల కలశాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయిధామం పీఠాధిపతి శ్రీ రామానంద ప్రభూజీ , దేవస్థాన కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్‌రెడ్డి, నాయకులు కొండోజు ఆంజనేయులు, దాసరి అంజిరెడ్డి, సర్పంచ్ బట్కీరు బీరప్ప, బోగ వెంకటేష్, హరిబాబు శర్మ,చిక్క మనేందర్ దాస్, ఎడిజర్ల భూపాల్, బొమ్మకంటి మల్లేష్, మోటే సుధాకర్, బుడుమ బాలకృష్ణ, అరిగే వెంకటేష్, గుజ్జ సతీష్, రవి, ఎడిజర్ల బాల్ రాజ్, శ్రీకాంత్, బాను, రాంరెడ్డి, నవీన్ రెడ్డి, మహేందర్ ,సాయి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామంలో మంగళవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతల కలశాలను భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. అనంతరం అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యవకులు, మహిళలు, రామభక్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెపహాడ్, రాయిపల్లి గ్రామంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను మంగళవారం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బురు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



రాజాపేట : పారుపల్లిలో..



బొమ్మలరామారం : అక్షింతల పంపిణీలో పాల్గొన్న శ్రీ రామానంద ప్రభూజీ, భక్తులు



ఆత్మకూరు(ఎం): పల్లెపహాడ్‌లో..

గ్రామీణ క్రీడోత్సవాలను జయప్రదం చేయాలి



భువనగిరి : క్రీడా మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న యువజన సంఘాల నాయకులు

భువనగిరి : ఈ నెల 12 నుంచి 14 వరకు భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న గ్రామీణ క్రీడోత్సవాలను జయప్రదం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాల మైదానంలో క్రీడోత్సవాల ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా యువతీ, యువకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అందె శంకర్, యువజన సంఘాల నాయకులు హమీద్ పాష,రత్నపురం శ్రీనివాస్,కస్తూరి పాండు,పుట్ట రవి,హీరేకార్ అమర్‌నాథ్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

కోతుల బెడదను నివారించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న విద్యానగర్‌వాసులు

చౌటుప్పల్ : పట్టణంలో నెలకొన్న కోతుల బెడదను నివారించాలని కోరుతూ విద్యానగర్‌కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు వినతిపత్రం అందజేసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, విద్యానగర్‌కాలనీ అధ్యక్షుడు మండలోజు సుభాష్‌చంద్రాచారి, కిరాణం అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షుడు వీసం చంద్రారెడ్డి, నాయకులు ముటుకుల్లోజు ప్రభాకర్‌చారి, సందగళ్ల నాగరాజు, పిల్లలమర్రి దామోదర్, కొత్త వెంకటేశ్, ఎస్‌కె.జానిబాబు, ఉయ్యాల జంగయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఫాతిమా షేక్ జయంతి



ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జేఏసీ నాయకులు

భువనగిరిటౌన్ : భారతదేశం మొట్ట మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతిని మంగళవారం పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ నాయకులు అతహర్, నాయకులు జావీద్ ఖాద్రీ, అబేద్ అలీ,సిరాజ్, కబీర్ అశ్వాక్, మహమూద్, ఫసి,ఫయాజ్, వాహెద్, సమీర్, ఇంతియాజ్, వసీమ్, సల్మాన్, ఇస్మాయిల్, ఉబైద్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు అందజేత



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

రామన్నపేట : రిషారియా ఫౌండేషన్ డైరెక్టర్ మేడి ప్రియదర్శిని జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని అనాథలకు సంస్థ సభ్యులుదుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం అయ్యప్పస్వామి దేవాలయ సన్నిదానంలో మంగళవారం పడి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకాలు చేసి పడిని వెలిగించారు. చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ గోదుమగడ్డ పద్మాజలేందర్‌రెడ్డి దంపతులు అయ్యప్పమాలధారులకు భిక్షను, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పావురాల క్రిష్ణ, రుద్రాల గోపాల్, మల్లం క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ ఏజెంట్లకు సన్మానం



ఏజెంట్లను సన్మానిస్తున్న సైదులు

వలిగొండ : మండలకేంద్రంలో ఎల్‌ఐసీ ఏజెంట్ల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ ఇన్‌చార్జ్ నలపరాజు సైదులు పాల్గొని మాట్లాడుతూ ఎల్ ఐసీ దేశ ఆర్థిక వ్యవస్థలో ముందు ఉండి దేశాన్ని అగ్రగామిలో నిలుపుతుందన్నారు. అనంతరం పలువురు ఎల్‌ఐసీ ఏజెంట్లను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో ఎల్‌ఐసీ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో తన్నీరు కుమార్, పులిపేరు రవి కుమార్, బతుల వెంకటేశం, బాల రాజు, చంద్రమౌళి,ఆదిత్య, సాంబశివరావు, దేవేందర్, మోహన్ రెడ్డి, రవి కుమార్ పలువురు ఎల్ ఐసీ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



మోత్కూరు : పద్మశాలీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కమిషనర్ శ్రీకాంత్

మోత్కూరు : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎస్టీఓ టి.కౌసల్య, పద్మశాలీ సంఘం క్యాలెండర్లను మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ తపస్ సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డికి మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆయా కార్యాలయాల వద్ద ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో పెన్షనర్స్ సంఘం నాయకులు యామగాని బుగ్గయ్య, సుబ్రహ్మణ్యశర్మ, బాలేశ్వర్, సోమయ్య, సత్తయ్య, సోమయ్య, పద్మశాలి సంఘం పోచం భిక్షపతి, గంగుల రాములు, పోచం కన్నయ్య, చంద్రమౌళి, లక్ష్మీనర్సయ్య, ప్రధానోపాధ్యాయులు టి.గోపాల్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, ఆర్.జానయ్య, లత పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపకుడు బుర్ర శ్రీనువాస్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్ పాల్గొన్నారు. మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన నోముల సిద్దు గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాయిరామ్‌గౌడ్, రవి, మనోజ్, సాయికిరణ్, సుధీర్ పాల్గొన్నారు.

గోదాదేవి కల్యాణోత్సవానికి ఆహ్వానం

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 14న నిర్వహించనున్న గోదా రంగనాథ స్వామి వార్ల కల్యాణ మహోత్సవానికి రావాలని కోరుతూ ఆలయ అధికారులు మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు , ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ చెన్నకేశవ ఆలయంలో ఈనెల 14న నిర్వహించనున్న గోదాదేవి కల్యాణమహోత్సవానికి రావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎండీ రెహాన్, ఆలయచైర్మన్ లవనం ఉపేందర్, గోదాసు పృథ్వీరాజ్, గొలుసుల ప్రసాద్, అక్రం తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మోత్కూరు : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జెడ్పీటీసీ గోరుపల్లి శారద సంతోష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అనాజీపురం గ్రామంలో సుభాష్‌చంద్రబోస్ టోర్నమెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో దేహ దారుఢ్యం మెరుగు పడుతుందన్నారు. మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. నేటి యువత క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల లక్ష్మమ్మ, మాజీ ఎంపీపీ వంగాల సత్యనారాయణ, నాయకులు పేలపూడి సత్యనారాయణ చౌదరి, సందీప్, పంజాల రామకృష్ణ, అరవిందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దేవర శ్రీశైలం పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ శారద

నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలి

మునుగోడు: నియోజకవర్గంలోని చర్లగూడెం, కిష్టరాయినిపల్లి రిజర్వాయర్లల్లో భూములు కోల్పోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఇరిగేషన్ అధికారులు, భూ నిర్వాసితులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నష్టపోయిన రైతులకు పరిహారం ఎంత ఇచ్చారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులో భూమి కోల్పోయిన తమకు ఎకరానికి రూ.5లక్షల 10వేలు మాత్రమే ఇచ్చారని, మల్లన్నసాగర్‌లో రూ.9 లక్షలు ఇచ్చారని, అదే పద్ధతిన తమకు పరిహారం అందించాలని రైతులు కోరారు. త్వరలో పరిహారం పెంపునకు ప్రభుత్వంతో సంప్రదిస్తానని, ఎవరైనా భూమి కోల్పోయి పరిహారం రాకుంటే వారికి అందేలా చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. భూమి లేకుండా అక్రమంగా పరిహారం పొందిన వారి నుంచి రికవరీ చేయించి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చూస్తానన్నారు. బునా దిగాని కాల్వ, పిల్లాయిపల్లి కాల్వల పనులు పనులు పూర్తిచేసేలా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు మందులకు పంపిణీ చేశారు. కార్యక్రంలో ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ కైరంకొండ అశోక్, వైద్యులు జయంత్‌కుమార్, సౌజన్య, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై అవగాహన

గుండాల : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల పథకాలపై తెలంగాణ సాంస్కృతి సారథి ఆధ్వర్యంలో మంగళవారం నూనెగూడెం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆట, పాటలతో పథకాలను వివరించారు. కార్యక్రమంలో తాటిపాముల శంకర్, ఎండీ.జహంగీర్, మండల కృష్ణ, కిట్టు, ఎర్ర చరణ్‌రాజ్, గూడి లావణ్య, పరంజ్యోతి, జగజ్యోతి పాల్గొన్నారు.